బీసీ సామాజిక సమ్మేళనానికి తరలిన నాయకులు



అత్తాపూర్: బీసీ సామాజిక సమ్మేళనానికి రాజేంద్రనగర్ అసెంబ్లీ నుంచి ఓబీసీ మోర్చా నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ సుధాకర్, కొమురయ్య, సత్యనారాయణ, సిద్దేశ్వర్, రమేష్, జయానంద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జగన్, ముఖేష్, శశికాంత్, విజయరావత్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా సాయి సంస్థాన్ పూజలు



మణికొండ: నార్సింగి సాయి సంస్థాన్ 17వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం మేలు కొలుపు హారతి, అభిషేకం అర్చనలు, భజనలు నిర్వహించారు. సాయంత్రం సాయిబాబాను పల్లకిలో ఊరేగించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ పూజల్లో దేవాలయ కమిటీ చైర్మన్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

చెరువు స్థలాలను పరిరక్షించాలి



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న ఆకాష్, శ్రీకాంత్

బండ్లగూడ: చెరువు స్థలాలను కబ్జా చేస్తున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని దుద్దు ఆకాష్, భోగాల శ్రీకాంత్ శనివారం గండిపేట్ మండల తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 66లో గల కొత్త చెరువును కొందరు కబ్జా చేస్తున్నారని ఈ కొత్త చెరువు నాలుగు ఎకరాల 16 గుంటలు ఉండేదని ప్రస్తుతం రెండెకరాలు కూడా లేదన్నారు. అక్రమార్కులు రాత్రికి రాత్రి చెరువులను ఆక్రమిస్తున్నారన్నారు. ఇప్పటికైనా చెరువుల స్థలాలను పరిరక్షించాలని వినతిపత్రం అందజేశారు.

రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

రాజేంద్రనగర్: రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ సమావేశంలో పలువురు మాట్లాడారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలుపించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్‌లోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి రంజిత్‌రెడ్డి కృషి చేస్తారని ఆయన గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్ట పడాలన్నారు. ఈ కార్యక్రమంలో అహ్మద్, శ్రీకాంత్, రవి, బబ్లూ, సతీష్ ,ప్రశాంత్, చందు, మనోహర్ పాల్గొన్నారు.

బీజేపీకి ఆదరణ

మణికొండ: బీజేపీ పట్ల ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీనే గెలిపించాలని ప్రజలు ఎప్పటి నుంచో సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రచారంలో బీరప్ప, కౌన్సిలర్లు ఎల్. వందన నగేష్, బి.శ్వేతరవికాంత్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జె.లక్ష్మీరాములు, జె.సిద్దప్ప, నాయకులు సిహెచ్. ఇందిర, శ్రీనివాస్‌రెడ్డి, నర్సయ్యాచారి, నర్సింగ్‌రావు, రాజేష్, యాదయ్య, అనితాదేవి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా



రాజీనామా పత్రం చూపుతున్న మహేష్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పలుగుచెరవు మహేష్ రాజీనామా చేశారు.శనివారం ఉప్పర్‌పల్లి పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో మూకుమ్మడిగా రాజీనామా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఉంటూ ఆయనను గెలుపించుకుంటామన్నారు. రంజిత్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలోజంగయ్య, మహేందర్, విశాల్, అరుణ్‌బాబు, సుధాకర్, జగన్, శ్రీనివాస్, మహేష్, సురేష్ కిరణ్ ఉన్నారు.

50 కిలోల గంజాయి పట్టివేత



గంజాయితో పట్టుబడ్డ వ్యక్తిని చూపిస్తున్న పోలీసులు

శంషాబాద్: పోలీసు తనిఖీల్లో గంజాయి పట్టుబడిన ఘటన ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. శనివారం రాత్రి ఆర్జీఐఏ ట్రాఫిక్ పోలీసులు కొత్వాల్‌గూడ చెన్నమ్మ హోటల్ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డుపై తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన కారును ఆపి తనిఖీ చేయగా అందులో 50 కేజీల గంజాయి సంచులు లభ్యమయ్యాయి. మహారాష్ట్రకు చెందిన యోగేష్ రాజు(27)ను అదుపులోకి తీసుకున్నారు. అదే కారులో ఉన్న మరో ఇద్దరు తప్పించుకున్నారు.

ఐ ఓట్ ఫర్ ష్యూర్!



ఓటు హక్కు వినియోగంపై అవగాహన



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ: ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్నప్పుడే సమసమాజం వ్యాప్తి చెందుతుందని సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్ చంద్ర సూచించారు. పార్లమెంట్ ఎలక్షన్–2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓటు ఫర్ ష్యూర్ అనే థీమ్‌తో శనివారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ ఇందిరమ్మ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం పెంచాలని కోరారు. అనంతరం ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ యాదగిరి, సెక్రటరీ స్వామి, కాలనీ వాసులు రవి, వీరస్వామి, వెంకటేష్, శ్రీధర్, ప్రకాష్, పాల్గొన్నారు.



గిరిధారి అపార్ట్‌మెంట్‌లో..

ఆర్‌డబ్ల్యూఏలో..

బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గిరిధారి అపార్ట్‌మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్(ఆర్‌డబ్ల్యూఏ) సభ్యులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కమిషనర్ బి.శరత్‌చంద్ర ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. అర్హులంతా కచ్చితంగా తమ ఓటు హక్కులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు లొంగకూడదని తమకు నచ్చిన నాయకుడికే ఓటేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, అసోసియేషన్ ప్రెసిడెంట్ గుర్జీత్‌సింగ్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ జొన్నదుల, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ చల్ల, రెసిడెంట్స్ వెంకట్, ధరిణి, రామ్మోహన్, విజయ్, కాశిరెడ్డి, నాగభూషణం పాల్గొన్నారు.

సవాళ్లను స్వీకరించే వారిని ప్రోత్సహిస్తాం

మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్ ఆదిత్య సలాడి



హ్యాకథాన్‌లో విజేతలుగా నిలిచిన జట్లతో అధ్యాపకులు

మణికొండ: సవాళ్లను స్వీకరించటం, సృజనాత్మకతను చాటుకోవటం, నైపుణ్యాలు పెంచటం, ఆవిష్కరణలను ప్రోత్సహించటంతో సమాజంలో సానుకూల మార్పును తీసుకువచ్చి రాబోయే తరం సాంకేతిక నిపుణులను శక్తివంతం చేయటానికి మైక్రోసాఫ్ట్ ప్రోత్సహిస్తుందని సంస్థ సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్ ఆదిత్య సలాడి అన్నారు. గండిపేటలోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ) కళాశాలలో శుక్రవారం ప్రారంభమైన 24 గంటల హ్యాకథాన్ శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. హ్యాకథాన్‌లో పగలు, రాత్రి వారి ఉత్తమ సామర్థ్యాలు, సవాళ్లను అధిగమించేందుకు విద్యార్థులు చూపిన ఉత్సాహం ఎంతో అభినందనీయమన్నారు. బైట్ ఎక్స్‌ఎల్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు చరణ్ మాట్లాడుతూ.. ఆకర్షణీయమైన ఉత్పత్తిని నిర్మించటంలో బైట్‌ఎక్స్‌ఎల్ సహాయ పడుతుందన్నారు. 50 జట్లకు మార్గనిర్దేశం చేయటం అంత తేలికైన విషయం కాదని, అంకితభావంతో మార్గదర్శకులు హ్యాకథాన్ అంతటా తమ సామర్థ్యాన్ని చాటుకున్నారన్నారు.

విజేతలు వీరే...

సీబీఐటీలో నిర్వహించిన హ్యాకథాన్‌లో మొత్తం 139 జట్లు నమోదు చేసుకోగా 50 జట్లు మాత్రమే అర్హత సాధించాయి. అందులో మొదటి బహుమతి అనురాగ్ యూనివర్సిటీకి చెందిన కోడ్ సారథి ఏఐ టీం నిలిచి రూ.1.50లక్షల నగదు బహుమతిని అందుకుంది. సీబీఐటీకి చెందిన ఫస్ట్ ప్రైజ్ విన్నర్స్ టీం ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 75వేల నగదును అందుకుంది. మహారాష్ట్రకు చెందిన ఎన్‌కే ఆర్కిడ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీకి చెందిన టీమ్ టిక్ ఏఐ మూడవ స్థానంలో నిలిచి రూ.50వేల నగదును దక్కించుకుంది.

మజ్జిగ పంపిణీ



మణికొండ: మణికొండ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన శ్రీలలితా సమాఖ్య నిర్వాహకురాలు నున్నా రంగమణి శనివారం మర్రిచెట్టు సర్కిల్‌లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మజ్జిగ తాగడంతో కాస్త ఉపశమనం లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, విజిత, తేజస్విని, యజ్ఞశ్వి, వేదాంత్ పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి

స్నేహితులే హతమార్చారని బంధువుల ఆరోపణ



అర్బాజ్ (ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి: అనుమానాస్పదంగా ఓ యువకుడు మృతి చెందిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మధు వివరాల ప్రకారం.. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధి లోని లక్ష్మిగూడ రాజీవ్ గృహకల్ప ఫేజ్– 2 పింక్ బిల్డింగ్‌లో నివసిస్తున్న ఆటో డ్రైవర్ మహమ్మద్ అర్బాజ్ (25)గత ఐదేళ్ల నుంచి తన సోదరుడి కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. శుక్రవారం స్నేహితులతో కలిసి మద్యం తాగే సమయంలో గొడవ జరిగింది. శనివారం ఉదయం బిల్డింగ్‌పైన మృతి చెంది ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

- అదే కాలనీలో నివసిస్తున్న సల్మాన్, జావీద్, సలీమ్, సాజీద్ నలుగురితో శుక్రవారం గొడవ జరిగింది.దీంతో వారు చంపేస్తామని బెదిరించారు రాత్రి బిల్డింగ్‌పై నిద్రిస్తున్న సమయంలో దాడి చేసి చంపేశారని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఆ నలుగురిని అదుపులోకి తీసుకోవాలని పోలీసులను కుటుంబ సభ్యులు కోరారు. మృతుడి హత్యకు గల కారణాలను పోలీసులు క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేస్తున్నామని సీఐ మధు తెలిపారు.

నార్సింగిలో రూ.10 లక్షలు సీజ్

మణికొండ: ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.10 లక్షలను నార్సింగి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలో భాగంగా శనివారం కోకాపేట ఘర్ టవర్ వద్ద ఓ కియా కారును ఆపి తనిఖీ చేయగా రూ. 10 లక్షల నగదును గుర్తించి అందులో ఉన్న దరస్వాల్ అగర్వాల్‌ను వివరాలు అడగగా సరైన వివరాలు ఇవ్వకపోవడంతో సీఐ హరికృష్ణారెడ్డి ఆ డబ్బును సీజ్ చేసి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కార్యాలయంలో డిపాజిట్ చేశారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



జెండా ఆవిష్కరించిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

రాజేంద్రనగర్: బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు. శనివారం ఉప్పర్‌పల్లి చౌరస్తాలోని పార్టీ కార్యాలయం సమీపంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం పోరెడ్డి మాట్లాడుతూ..దేశంలో ఎక్కడ లేని ప్రజా సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. కేసీఆర్ పాలనతోనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో..

శంషాబాద్: పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. పోరాడి తెలంగాణ సాధించిన బీఆర్ఎస్ త్వరలో మంచిరోజులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ, వైస్ చైర్మన్ గోపాల్‌యాదవ్, జెడ్పీటీసీ తన్వీ, పట్టణ అధ్యక్షుడు డి.వెంకటేష్‌గౌడ్, కౌన్సిలర్లు భారతమ్మ, వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.



అనుమతులు లేకుండా సభలు నిర్వహించొద్దు



అత్తాపూర్: అనుమతులు లేకుండా ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని రాజేంద్రనగర్ ఆర్డీఓ కొప్పుల వెంకటరెడ్డి, రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం సామ దామోదర్ రెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. భారత ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు ఓటర్లను ప్రభావితం చేసే సభలు, సమావేశాలు ఆయా సంఘాల వారీగా ఏర్పాటు చేసి ఓటర్ల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి ఓటరు నిర్భయంగా మీకు నచ్చిన వ్యక్తులను మాత్రమే ఎంచుకోవాల్సిన ఆవశ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు నాగేంద్రబాబు,వెంకటరాంరెడ్డి, ఎస్‌ఐలు నిమ్మల వెంకన్న, నాగరాజు, శ్రీను, మహమ్మద్ హర్షద్ అలీ పాల్గొన్నారు.

నకిలీ విదేశీ మద్యం పట్టివేత



బండ్లగూడ: నకిలీ విదేశీ మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని శంషాబాద్ ట్రాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. శంషాబాద్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ ఆదేశాల మేరకు ముంబాయి నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్నారన్న సమాచారంతో శనివారం మధ్యాహ్నం అప్పా జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. డాల్ఫిన్ టూరిస్ట్ బస్సు ఎంపీ09డీజీ9072ను ఆపి తనిఖీలు చేయగా 55 లీటర్ల మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయి. ముంబాయి నుంచి నగరానికి చేర వేసేందుకు బస్సు ట్రాన్స్‌పోర్టర్ కంపెనీకి వారధిగా నిలుస్తుందన్నారు. ఈ తనిఖీల్లో మహబూబ్ ట్రాన్స్‌ఫోర్ట్ మేనేజర్ ఫారూఖ్, డ్రైవర్ అజరత్‌ను అదుపులోకి తీసుకున్నామని మరో ఇద్దరు నిందితులు రాహుల్, నేతా విలాస్ పరారీలో ఉన్నారన్నారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఎస్‌హెచ్‌వో శంషాబాద్ దేవేందర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో పురోగతి



రాయదుర్గం: ప్రపంచవ్యాప్తంగా గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగం ఎంతో పురోగతి సాధిస్తోందని షాట్ ఇండియా సంస్థ సీఈఓ స్మిత్ షా పేర్కొన్నారు. హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో షాట్ ఇండియా స్టోర్‌ను శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానమైన, వినోద అనుభవాలకు అత్యుత్తమ గమ్యస్థానంలో దేశంలో షాట్ ఇండియా గుర్తింపు పొందిందన్నారు. 2025 నాటికి గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో 40 శాతం మార్కెట్ స్వాధీనం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం 550 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో 'క్లీనప్ డ్రైవ్'



రాయదుర్గం: గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ పర్యవేక్షణలో వాలంటీర్లు, శానిటరీ విభాగం, హార్టికల్చర్ విభాగం సహకారంతో శనివారం క్యాంపస్‌లోని హ్యూమానిటీస్ భవన పరిసరాల్లో క్లీనప్ డ్రైవ్ నిర్వహించారు. అంతేకాకుండా హ్యూమానిటీస్ భవనం అప్రోచ్ రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ బి కృష్ణయ్య మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభంలో హరితహారం మొక్కలు నాటి వాటిని పెంచేలా చూస్తామని, మిగతా రోజుల్లో క్లీనప్ డ్రైవ్ చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, శానిటరీ విభాగం, హార్టికల్చర్ విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

యువత మద్దతు బీజేపీకే..



మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

శంషాబాద్: దేశవ్యాప్తంగా యువత మద్దతు బీజేపీకే ఉందని చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎన్నార్ గార్డెన్‌లో పార్లమెంటు పరిధిలోని ఆయా నియోజకవర్గాల యువతతో నిర్వహించిన యువసమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ముద్రారుణాలు, నైపుణ్య కేంద్రాల ద్వారా దేశ వ్యాప్తంగా లక్షలాది మంది యువత స్వయం ఉపాధితో ముందుకెళ్తున్నారన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల యువతకు మార్గనిర్దేశం చేసిన పార్టీ బీజేపీ అన్నారు. దేశాభివృద్ధిలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న కృషి అదేవిధంగా కొనసాగాలని ఓటర్లు కోరుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికలు దేశ భవిష్యత్ నిర్ణయించే కీలక ఎన్నికలని ఓటర్లంతా ఆలోచించి ఓటేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొక్క నర్సింహారెడ్డి, ప్రేమ్‌రాజ్, నందకిశోర్ గుప్తా, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌గూడలో బీజేపీ ప్రచారం



కరపత్రాలు అందజేస్తున్న తోకల శ్రీనివాస్ రెడ్డి

అత్తాపూర్: బీజేపీతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరి శంకర్ అన్నారు. శనివారం అత్తాపూర్ డివిజన్‌లోని హైదర్‌గూడలో పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, వెంకటేష్, జయానంద్ రెడ్డి, కొమురయ్య, సిద్దేశ్వర్,రాజు, వెంకట్‌రెడ్డి, జగన్, శశికాంత్ పాల్గొన్నారు.

ఎర్రబోడ ప్రాంతంలో..

రాజేంద్రనగర్: బీజేపీకి ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ మహిళ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనితారెడ్డి కోరారు.శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఎర్రబోడ ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్‌చారి, వెంకటేష్, శ్రీరామ్ పాల్గొన్నారు.

బీజేపీ విజయం ఖాయం..

శంషాబాద్: చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో బీజేపీ విజయం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్‌రాజ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీజేపీ దరిదాపుల్లో కూడా లేవన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేపడుతున్న ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవేందర్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ల్యాంకోహిల్స్‌లో..



మణికొండ: చేవెళ్ల లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన భార్య సంగీతారెడ్డి శనివారం మణికొండ ల్యాంకోహిల్స్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మన భవిష్యత్‌తో పాటు దేశ భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలంటే బీజేపీకి ఓటేయాలన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో..

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్, సాయిబాబనగర్, పద్మశాలిపురం ప్రాంతాలలో శనివారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ప్రచారంలో బుచ్చిరెడ్డి,బాబు పాల్గొన్నారు.